సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



పెదనాగమయ్యపాలెంలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు

తగరపువలస: ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకే ఏడాదిన్నర క్రితం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం భీమిలి మండలం పెదనాగమయ్యపాలెంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా రూ.48.39 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు అందించే జల్‌జీవన్ మిషన్ కార్యక్రమానికి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం పాతపాలెం, జీరుపాలెం, పెదనాగమయ్యపాలెం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి నివాసితులతో మాట్లాడారు. ఈ పంచాయతీలో గతంలో రూ.కోటి అభివృద్ధి పనులు కూడా జరగలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పంచాయతీలో గత నాలుగున్నరేళ్లలో రూ.14 కోట్లు సంక్షేమానికి, రూ.6 కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశామన్నారు. తాను రెండుసార్లు భీమిలి ఎమ్మెల్యేగా గెలవడంలో మత్స్యకారులు కృషి గొప్పదన్నారు. రాజకీయాల్లో ఉన్నంత వరకు భీమిలిలోనే పోటీ చేస్తానని పేర్కొన్నారు.

మత్స్యకారులంటే అమితమైన ప్రేమ

గతంలో మత్స్యకారులు సమస్యలు చెప్పుకోవడానికి చంద్రబాబు వద్దకు వెళ్తే... ఏం తమాషాలు చేస్తున్నారా అని అవమానించారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మత్స్యకారులంటే ప్రత్యేక అభిమానమన్నారు. రాజ్యసభకు మోపిదేవి వెంకటరమణను, కేబినెట్ మంత్రిగా సీదిరి అప్పలరాజు, పార్టీ జిల్లా అధ్యక్షునిగా, డీసీసీబీ అధ్యక్షునిగా, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా కోలా గురువులకు బాధ్యతలు అప్పగించారన్నారు. అంతేకాకుండా ఈ నాలుగేళ్లలో మత్స్యకార భరోసా కింద ఏడాదికి రూ.10 వేలు, సముద్రంలో వేటకు వెళ్లి చనిపోతే రూ.10 లక్షల పరిహారం, డీజిల్ సబ్సిడీ అమలు చేశారన్నారు. ఎన్నికల్లో మత్స్యకారులు జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు. ఎంపీడీవో పి.వెంకటరమణ, నాయకులు బొడ్డు దుర్గారావు, తోట ఎల్లారావు, దూడ ధనంకొండ, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ దాట్ల పెదబాబు, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, ఎంపీపీ దంతులూరి వాసురాజు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమ్మిడి శ్రీనివాసరావు, చెల్లూరి నగేష్, లచ్చుబుగత జగదీశ్వరరావు, పాట్నూరు చంద్రశేఖర్, మేరుగు ఎల్లాజీ, వెంపాడ సూరిబాబు, పల్లా సన్యాసిరావు పాల్గొన్నారు.

నెల రోజుల్లో కార్మికుల బకాయిల చెల్లింపు



జ్యూట్ కార్మిక సంఘాల నేతలతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్‌మిల్లు కార్మికుల బకాయి సొమ్మును నెల రోజుల్లో చెల్లించేందుకు యాజమాన్యం అంగీకారం తెలిపింది. ఇందుకు సంబంధించి గురువారం ఇక్కడి క్యాంపు కార్యాలయం వద్ద కార్మిక సంఘాల నేతలు, జ్యూట్ యజమాని కె.కె.బజోరియాతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కార్మికులకు అందాల్సిన బకాయి సొమ్ము నెల రోజుల్లో చెల్లించడానికి జాయింట్ లేబర్ కమిషనర్ రామారావు సమక్షంలో యజమాని బజోరియా అంగీకరించారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇక కార్మికులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, నెల రోజుల్లో ప్రతి ఒక్కరికి మొత్తం బకాయిలు అందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎవరికి ఎంత బకాయిలు ఉన్నాయి, ఎవరికి ఎంత రావాల్సి ఉందో లేబర్ కమిషనర్ చదివి వినిపించారు. కార్మిక సంఘాల నాయకులు జీరు వెంకరెడ్డి, చిల్ల వెంకట రమణారెడ్డి, మునకాల ఆదినారాయణ రెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి, అల్లు బాబూరావు, కానూరి రాంబాబు, సాడి అచ్చారావు, గిడిజాల రమణ పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న విశ్వనాథరాజు

ఆనందపురం : పర్యావరణం కలుషితం కాకుండా ఉండడానికి మట్టి వినాయక ప్రతిమలనే పూజకు వినియోగించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథరాజు సూచించారు. మండలంలోని గంభీరంలో శ్రీశుభ బలరామ్ ట్రస్ట్ సమకూర్చిన వేయి వినాయక మట్టి ప్రతిమలను గురువారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు పట్నాయిక్, పార్టీ మండల అధక్షుడు మీసాల రామునాయుడు, ఉప్పాడ అప్పారావు, ఏలూరి ధర్మావతి, దిలీప్ వర్మ, కవిత పాల్గొన్నారు.

• మండల భవిత కేంద్రంలో మట్టి ప్రతిమలను దివ్యాంగులకు అందజేశారు. స్వాతి ప్రమోటర్స్ సమకూర్చిన ప్రతిమలు, వినాయకుని వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేంద్రం సహిత ఉపాధ్యాయడు కలమట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ రాంబాబు

పద్మనాభం: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. పద్మనాభం కస్తూర్బా విద్యాలయంలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లోని క్రీడా సామర్థ్యాలు వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరఫున మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తోందనన్నారు. అనంతరం కస్తూర్బా విద్యార్థినులు మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పరిశీలించారు. కార్యక్రమంలో పాండ్రంగి, రెడ్డిపల్లి, పద్మనాభం హైస్కూల్ హెచ్ఎంలు ఆర్.వెంకట గిరి, ఎం.సన్యాసిరావు, ఎ.బాలామణి, కస్తూర్బా విద్యాలయం తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎస్.ప్రసాద్, పీడీలు రామ సత్యం, శేషుబాబు, సూర్యనారాయణ, వెంకటరాజు పాల్గొన్నారు.

ఆకస్మికంగా పాఠశాలల తనిఖీ

పద్మనాభం: మండలంలోని రెండు పాఠశాలలను జోన్ – 1 విద్యా శాఖ ఆర్‌జేడీ జ్యోతి కుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె మండల విద్యా శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. తదుపరి పద్మనాభం కస్తూర్బా విద్యాలయాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం కోసం సిద్ధం చేసిన వంటకాలు, సీఆర్‌టీల లెసన్ ప్లాన్లు పరిశీలించారు. హిందీ దివస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు పరిశీలించారు. తర్వాత పొట్నూరు ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. హిందీ దివస్ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఆమెవెంట ఎంఈవోలు ఎం.రమణ, ఎస్.డి బాబూలాల్ పాల్గొన్నారు.

నేటి నుంచే 'జగనన్న సురక్ష' సర్వే

మధురవాడ: జీవీఎంసీ జోన్ – 2 పరిధిలోని 13 యూపీహెచ్‌సీల్లోని అన్ని ప్రాంతాల్లో జగనన్న సురక్ష సర్వే పక్కాగా నిర్వహించేందుకు అంతా కృషి చేయాలని జెడ్సీ కనక మహాలక్ష్మి సూచించారు. మధురవాడ జోనల్ కార్యాలయంలో ఆమె యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు, వార్డు స్పెషల్ ఆఫీసర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోన్‌లోని అన్ని సచివాలయాల పరిధిలో శుక్రవారం నుంచి వలంటీర్ల ద్వారా ఇంటింట సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి, వారి సమస్యలు యాప్‌లో నమోదు చేస్తారన్నారు. వీరికి పూర్తి స్థాయిలో చికిత్స అందించేందుకు ఆయా యూపీహెచ్‌సీల పరిధిలో ఈ నెల 30, వచ్చే నెల 7న మెగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తుల నైపుణ్యమే కీలకం

కొమ్మాది: ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం కంటే యువత వ్యక్తిగత నైపుణ్యాలే వారికి అవకాశాలు కల్పిస్తాయని ఐబీఎమ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ ప్రసన్న మెహర్ నోరీ పేర్కొన్నారు. గీతంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నైపుణ్యాలు గల యువత ఓ సంస్థలో పని చేయడం కంటే... స్వేచ్ఛగా వివిధ కంపెనీలకు పని చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు.

ఆర్‌వీపురం హైస్కూల్‌కు లౌడ్‌స్పీకర్ వితరణ

పద్మనాభం: హిందీ దివస్ సందర్భంగా మండలంలోని ఆర్‌వీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు రూ.16వేలు విలువైన లౌడ్ స్పీకర్‌ను హెచ్ఎం విజినిగిరి శంకరరావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10/10 వచ్చే వారికి ప్రోత్సాహకాలు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రేవిడి ఎంపీటీసీ సభ్యుడు సీర సూరప్పడు, బుడ్డివలస – అగ్రహారం సర్పంచ్ పిన్నింటి సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు మరగడ అప్పారావు, కర్రి శ్రీను, హిందీ టీచర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ఓటర్లకు చేరువగా పోలింగ్ స్టేషన్లు

భీమిలి ఆర్‌డీవో భాస్కరరెడ్డి



పీఎంపాలెంలో పోలింగ్ స్టేషన్ పరిశీలిస్తున్న ఆర్‌డీవో భాస్కరరెడ్డి

మధురవాడ: రానున్న ఎన్నికల్లో ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు మరింత అందుబాటులో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు భీమిలి ఆర్‌డీవో భాస్కరరెడ్డి చెప్పారు. గురువారం సాయంత్రం విశాఖ రూరల్ మండలం పరిధిలోని మారికవలస ఆర్‌జీకే కాలనీ, శారదానగర్, పిలకవానిపాలెం, వాంబేకాలనీ, పీఎంపాలెం, యండాడ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలు, కొత్త కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదిత ప్రభుత్వ భవనాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాడ యూపీ స్కూల్, ప్రైమరీ స్కూల్, పాత మధురవాడ, వాంబేకాలనీ, సునీల్ శర్మ కాలనీలోని హైస్కూల్ తదితర ప్రాంతాలకు పోలింగ్ కేంద్రాలు మార్పు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు, వాంబే కాలనీకి చెందిన వారు గతంలో చంద్రంపాలెం హైస్కూల్‌లో ఓటు వేసేవారని, పిలకవానిపాలెం వారు ఏజీజీవోస్ కాలనీకి వెళ్లాల్సి వచ్చేదన్నారు. వారికి ఆయా ప్రాంతాల్లోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ముఖ్యంగా చంద్రంపాలెం హైస్కూల్‌లో 22 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అక్కడ సుమారు 25 వేల మంది ఓటు వేయాల్సి వచ్చేదన్నారు. వారికి ఇబ్బంది లేకుండా చంద్రంపాలెం హైస్కూల్ నుంచి 10 పోలింగ్ కేంద్రాలు మార్చుతామన్నారు. ఆయన వెంట ఆర్ఐ మల్లేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.

అందుబాటులో ఎరువులు

పద్మనాభం: మండలంలోని పలు ఆర్బీకేల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎంవీఎస్ చలం ఒక ప్రకటనలో తెలిపారు. మద్దిలో 20 టన్నులు, పద్మనాభం, కృష్ణాపురం ఆర్బీకేల్లో 20 టన్నులు, పాట్నూరులో ఆరు టన్నుల యూరియా, తునివలసలో 15 టన్నులు, రేవిడిలో పది టన్నులు డీఏపీ సిద్ధంగా ఉందని తెలిపారు.

క్లుప్తంగా

వర్క్ పుస్తకాలు దిద్దడంలో నిర్లక్ష్యం వద్దు

తగరపువలస: విద్యార్థుల వర్క్ పుస్తకాలు దిద్దడంతో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని భీమిలి డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, సీఏ సోమయాజులు హెచ్చరించారు. భీమిలి మండలం టి.నగరపాలెం పంచాయతీ గొల్లలపాలెం, మూలకుద్దు ప్రాథమిక పాఠశాలలను వీరు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనా తీరు, పాఠ్య ప్రణాళికలు, డైరీలు, నోట్సులు, వర్క్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసనా స్థాయి తరగతికి తగిన విధంగా లేకపోవడాన్ని గుర్తించి ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని సూచించారు. పనివేళలో ఉపాధ్యాయులు పాఠశాల విడిచి వెళ్లరాదని, వెళ్లాల్సి వస్తే మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో విధిగా నమోదుచేసి సీనియర్ ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలని హితవు పలికారు.

త్రోబాల్ జట్టు సభ్యులకు అభినందనలు



త్రోబాల్ జట్టు సభ్యులతో నాయకులు

ఆనందపురం : ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి మహిళల త్రోబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని నేల్తేరు జట్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు వారిని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు గురువారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ లొడగల రాజేశ్వరి ఆధ్వర్యంలో జట్టు సభ్యులను అభినందించి ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రౌతు శ్యామల, సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రంకి అప్పారావు, ఉప సర్పంచ్ ఈగల నాగరాజు, బంక కృష్ణంనాయుడు, లొడగల రమణ, రౌతు వెంకటరావు, రౌతు అప్పలరాజు పాల్గొన్నారు.

పద్మనాభంలో మట్టి సేకరణ



మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

పద్మనాభం: నా భూమి – నా దేశం... వీరులకు వందనంలో భాగంగా పద్మనాభంలో బీజేపీ నాయకులు గురువారం ఇంటింటికీ వెళ్లి తులసి కోటల నుంచి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా బీజేపీ వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆర్.రవికుమార్ మాట్లాడుతూ స్వరాజ్య సంగ్రామంలో తమ జీవితాలను త్యాగం చేసిన వీరులను కన్నభూమికి గౌరవాన్ని అందించడమే నా భూమి – నా దేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్.శ్రీనివాసరావు, ఎం.అప్పల రమణ, హెచ్.మహేష్, పి.కృష్ణారావు పాల్గొన్నారు.

గురుకుల బాలికల ప్రతిభ



పుస్తకాలు, సామగ్రితో విద్యార్థులు

మధురవాడ: జవహర్ నవోదయ విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో కొమ్మాది నవోదయలో నిర్వహించిన విజ్ఞాన జ్యోతి స్కాలర్‌షిప్ స్కీంలో కొమ్మాది రిక్షా కాలనీలో గల ఆంధ్రప్రదేశ్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల సీవోఈ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బైపీసీ నుంచి 12 మంది, ఎంపీసీ నుంచి 10 మంది బాలికలు ఎంపికయ్యారు. వీరికి ఒక్కొక్కరికి నెలకు రూ.వెయ్యి చొప్పున రూ.5వేలు అకౌంట్‌లో జమ చేశారు. జేఈఈ, ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ నవోదయ పిన్సిపాల్ కె.సంజయ్, గురుకులం ప్రిన్సిపాల్ టి.నాగమణి, వైస్ ప్రిన్సిపాల్ టి.నవనీతవాణి గురువారం అందజేశారు. ఎస్.మహేష్, కో ఆర్డినేటర్ జి.నర్సయ్య, కౌన్సిలర్ వి.రాజు పాల్గొన్నారు.

వ్యాన్ డ్రైవర్‌పై కేసు

పద్మనాభం: మండలంలోని వెంకటాపురంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై గురువారం కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేట గ్రామానికి చెందిన బర్ల శివ ఈ నెల 12న ద్విచక్ర వాహనంపై బాగ భాగ్యలక్ష్మి, ఆల్తి పరదేశమ్మను రేవిడి పీహెచ్‌సీకి తీసుకొచ్చాడు. తిరిగి భద్యయ్యపేట ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గ మధ్యలో వెంకటాపురం హైస్కూల్ సమీపంలోని మలుపు వద్ద వెనుక నుంచి వస్తున్న వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో భాగ్యలక్ష్మి చేతులు, పరదేశమ్మకు భుజాలపై గాయాలయ్యాయి. దీనిపై భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు వ్యాన్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ తెలిపారు. ఎస్ఐ రాము దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

విస్తృతంగా కొత్త పింఛన్ల పంపిణీ



కొత్త పింఛన్ల లబ్ధిదారులతో ఎంపీపీ రాంబాబు



మారికవలసలో పింఛను నగదు అందజేస్తున్న పోతిన సురేష్



దాకమర్రిలో పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ వాసురాజు

మధురవాడ: ఏ ఆసరా లేని వారికి ప్రభుత్వం ఇచ్చే పింఛన్ నగదు కొండంత అండగా ఉంటుందని పలువురు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. జీవీఎంసీ 5వ వార్డులో కొత్తగా 61 మందికి పెన్షన్లు మంజూరుకాగా ఆర్‌జీకే కాలనీ, శారదానగర్, వైఎస్సార్ కాలనీల్లోని సచివాలయాల్లో జేసీఎస్ కన్వీనర్ పోతిన సురేష్ కుమార్, వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు బండారు శివలక్ష్మి, అప్పారావు, భవాని, సచివాలయ కన్వీనర్లు రుషికేష్, గాయత్రి, శ్రీనివాసరావు, కావ్య, ఎమ్.రమణమ్మ, సుజాత నగదు అందజేశారు.

• జీవీఎంసీ 7వ వార్డులో 64 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. చంద్రంపాలెం వార్డు సచివాలయంలో లబ్ధిదారులకు వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు పిల్లా సూరిబాబు, పోతిన పైడిరాజు, జగ్గుపిల్లి నరేష్, నాగోతి శాంతి, పిళ్లా చంద్రశేఖర్, జగ్గుపిల్లి అప్పారావు, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు నగదు అందజేశారు.



చంద్రంపాలెం వార్డు సచివాలయంలో పింఛన్ నగదు అందజేస్తున్న శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శులు

పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామంలో గురువారం ఎంపీపీ కంటుబోతు రాంబాబు రెండో విడత కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. కొత్తగా 215 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ రఘుపతిరావు పాల్గొన్నారు.

తగరపువలస: భీమిలి మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల్లో గురువారం కొత్త పెన్షన్లను లబ్ధిదారులకు వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పంపిణీ చేశారు. దాకమర్రిలో ఎంపీపీ దంతులూరి వాసురాజు, సర్పంచ్ చెల్లూరి పైడప్పడు, ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్, కార్యదర్శి రఘునాథ్ పంపిణీ చేశారు. టి.నగరపాలెంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, బాయిన మంగరాజు, రాజగిరి రామచంద్రరావు పంపిణీ చేశారు.

హోరాహోరీగా ఆటల పోటీలు

తగరపువలస: మండల స్థాయి అండర్ – 14, 17 బాలుర ఆటల పోటీలు గురువారం చిట్టివలస జెడ్పీ హైస్కూల్ ఆవరణలో హోరాహోరీగా జరిగాయి. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో కబడ్డీలో అండర్ – 17 విన్నర్స్‌గా చిట్టివలస హైస్కూల్, రన్నర్స్‌గా తాటితూరు హైస్కూల్, అండర్ – 14లో విన్నర్స్‌గా చిట్టివలస హైస్కూల్, రన్నర్స్‌గా మజ్జిపేట హైస్కూల్ విద్యార్థులు నిలిచారు. వాలీబాల్ అండర్ – 17లో విన్నర్స్‌గా భీమిలి ఎస్ఎస్‌సీబీఏ, రన్నర్స్‌గా భీమిలి గవర్నమెంట్ హైస్కూల్, అండర్ – 14లో విన్నర్స్‌గా కేథరిన్ పబ్లిక్ స్కూల్, రన్నర్స్‌గా చిట్టివలస హైస్కూల్ విద్యార్థులు నిలిచారు. త్రోబాల్‌లో అండర్ – 17లో విన్నర్స్‌గా భీమిలి సెడార్, రన్నర్స్‌గా మజ్జిపేట హైస్కూల్, అండర్ – 14లో విన్నర్స్‌గా తాళ్లవలస హైస్కూల్, రన్నర్స్‌గా తాటితూరు హైస్కూల్ విద్యార్థులు నిలిచారు. ఖోఖో అండర్ – 17 విభాగంలో విన్నర్స్‌గా భీమిలి ఎస్ఎస్‌సీబీఏ, రన్నర్స్‌గా చిట్టివలస హైస్కూల్, అండర్ – 14 విభాగంలో విన్నర్స్‌గా భీమిలి ఎస్ఎస్‌సీబీఏ, రన్నర్స్‌గా చిట్టివలస హైస్కూల్ విద్యార్థులు నిలిచారు.

ప్రజల అవసరాలు తీర్చేందుకు అభివృద్ధి పనులు



పైలట్ వాటర్‌స్కీం పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం: భీమిలి ప్రాంతంలో ప్రజలకు అవసరమైయ్యే పలు అభివృద్ధి పనులు ప్రత్యేక దృష్టితో చేస్తున్నామని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 3వ వార్డు రెల్లివీధి ప్రాంతంలో రూ.10 లక్షలతో చేపడుతున్న పైలట్ వాటర్ ప్రాజెక్ట్ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లోనూ తారతమ్యాలు లేకుండా ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గతంలో ఇలా జరగలేదన్నారు.ఇప్పటికే ఈ ప్రాంతంలో రూ. 4 కోట్లతో పలు అభివృద్ధి పనలు చేపట్టామని పేర్కొన్నారు. జెడ్సీ బొడ్డేపల్లి రాము, తహసీల్దార్ కె.వేణుగోపాల్, వైఎస్సార్‌సీపీ 3వ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, నాయకలు ముక్కి కృష్ణ, వాసుపల్లి కొండబాబు, గొరపల్లి సన్యాసిరావు, ఎర్నింటి అచ్చిబాబు, మైలపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

సకాలంలో అభివృద్ధి పనులు

భీమిలి జోన్ పరిధిలో జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయం వద్ద నాలుగు వార్డుల సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఆయా వార్డుల్లో పనులన్నీ జాప్యం లేకుండా చేయడంతోపాటు నాణ్యతతో నిర్వహించాలని ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని..., ఆ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు పరిష్కరించాలని కోరారు.

డ్రోన్ వినియోగంతో సాగు ఖర్చుల తగ్గుదల



డ్రోన్ వినియోగంపై వివరిస్తున్న వ్యవసాయాధికారులు

తగరపువలస: వ్యవసాయంలో డ్రోన్ వినియోగం వల్ల సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆశాదేవి అన్నారు. భీమిలి మండలం తాటితూరు పంచాయతీ వేములవారి కళ్లాల్లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో డ్రోన్ పరికరం వినియోగంపై శిక్షణ, ప్రదర్శన, అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్సీ ఏడీఏ చదువుల సుబ్రహ్మణ్యం, భీమిలి ఏడీ బి.విజయప్రసాద్, ఏవోలు సురేష్, బి.శివకోమలి, శ్రీకాంత్, వీఏఏ బి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

హిందీ అభ్యసన అందరికీ అవసరం

భీమునిపట్నం: మన దేశంలో హిందీ భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని, అందరూ ఆ భాషను అభ్యసించాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అన్నారు. గురువారం డైట్ వద్ద నిర్వహించిన హిందీ దివస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మన దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ హిందీ భాషకు ఎంతో గుర్తింపు ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ అందరూ మాతృభాష తెలుగును గౌరవించినట్టే హిందీని కూడా గౌరవించి నేర్చుకోవాలని కోరారు. అధ్యాపకులు ఎం.మహాలక్ష్మి, సి.ఎ.సోమయాజులు, జె.మాధవి పాల్గొన్నారు.

తగరపువలస: భారత పార్లమెంట్ 1964లో హిందీని జాతీయ భాషగా ఏకగ్రీవంగా ఆమోదించిందని, దీనిని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆదర్శ హిందీ ప్రేమీ మండలి భీమిలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు అన్నారు. గురువారం ప్రారంభమైన 74వ జాతీయ హిందీ దివస్ పక్షోత్సవాలను ఆయన భీమిలి నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు పల్లెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.